విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
గురువారం 03 ఏప్రిల్ 2025

# మీ అరాచకాలు ఎదుర్కొనేందుకు సిద్ధం

- అంత ఉబలాటం ఉంటే స్థానిక సంస్థలు రద్దు చేసి ఎన్నికలకు రండి
- ఈనెల 8న కురుబ లింగమయ్య కుటుంబానికి వైయస్ జగన్ పరామర్శ
- పది నెలల కూటమి పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు
- చంద్రబాబు పీ4 కాన్సెప్ట్ అంతా ఓ బూటకం.. నాటకం
- ప్రజలను ఊహాలోకంలోకి తీసుకెళ్తున్న చంద్రబాబు
- సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి సర్కారు విఫలం
- ఐదేళ్ల జగన్ పాలనలో లబ్ధిదారుల ఖాతాల్లోకి రూ.2.72 లక్షల కోట్లు
- గడిచిన 10 నెలల్లో పింఛన్ల పంపిణీకే పరిమితమైన ప్రభుత్వం
- ఇప్పటికే ఏకంగా 3 లక్షల మందికి పైగా పింఛన్లు కోత
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ ఎప్పుడిస్తారు?
- మేలో తల్లికి వందనం అనడం లబ్ధిదారుల్లో కోత పెట్టేందుకే..!
- ప్రతి నిరుద్యోగికి రూ.30 వేలు బాకీ పడిన చంద్రబాబు
- జిల్లాకు 55 టీఎంసీలు వస్తే 55 వేల ఎకరాలకే అందించడమేంటి?
- నీళ్లు ఏమయ్యాయో ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై లేదా?
- ప్రజలు తిరుగులేని మెజార్టీ ఇచ్చింది మీరు సంపాదించుకోవడానికా?
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూటి ప్రశ్న



అనంతపురం, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
అధికార పార్టీ అరాచకాలను ఎదుర్కొనేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సిద్ధంగా ఉంటుందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో మెజార్టీ లేదని తెలిసినా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు బెదిరింపులు, దాడులు, దౌర్జన్యాలు చేశారని మండిపడ్డారు. అయినా 51 స్థానాలకు గాను 39 స్థానాల్లో వైసీపీ విజయం సాధించిందని చెప్పారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో తమ పార్టీ గుర్తు మీద గెలిచిన ప్రతినిధులే ఉన్నారని తెలిపారు. మరో ఏడాదిలో ఎన్నికలు ఉన్నాయని, ఇలాంటి తరుణంలోనూ అధికార పార్టీ నేతలు దౌర్జన్యం చేయడం ఏంటని ప్రశ్నించారు. గతంలో కూడా వైసీపీ ఎమ్మెల్యేలను చంద్రబాబు తన పార్టీలోకి తీసుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ లేదని తెలిసినా సిగ్గు లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. "అంత ఉబలాటంగా ఉంటే.. చట్ట పరిధిలో అవకాశం ఉంటే స్థానిక సంస్థలను రద్దు చేయండి. ఎన్నికలకు వెళ్దాం. అంతేగానీ ఇలా దొడ్డిదారిలో తీసుకోవడం ఏంటి? రామగిరిలో మాకు మెజార్టీ లేదని, ఎంపీపీ అభ్యర్థి కూడా లేరని పరిటాల సునీతే స్వ-యంగా చెప్పారు. కానీ రామగిరి, గాండ్లపెంట ఎంపీపీ విషయంలో జరిగిన దౌర్జన్యాలు ఏంటి? 15, 20 ఏళ్ల క్రితం ఉన్న పరిస్థితులను మళ్లీ తీసుకురావాలని అనుకుంటున్నారా? శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు కూడా చేతులెత్తేశారు.. ఎస్పీలతో కూడా నేను మాట్లాడాను. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు పోలీస్‌స్టేషన్లు తీసేయమంటే తీసి వేయడానికి సిద్ధంగా ఉన్నారా? అని అడిగాను. రామగిరి మండలంలో జరిగిన అరాచకానికి కారణం ఎవరు? మా సింబల్ పై గెలిచిన వాళ్లను ఎలా తీసుకెళ్తారు? మిమ్మల్ని ఎదిరిస్తే మనుషుల్ని చంపేస్తారా? పాపిరెడ్డిపల్లిలో కురుబ లింగమయ్య కుటుంబానికి మా పార్టీ అండగా ఉంటుంది. ఈనెల 8వ తేదీన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శిస్తారు. ఆ కుటుంబానికే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వైఎస్ జగన్ అండగా ఉంటారు" అని స్పష్టం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో జరుగుతున్న దౌర్జన్యాలు, అరాచకాలకు సీఎం చంద్రబాబు బాధ్యత తీసుకోవాలని తెలిపారు.

### 10 నెలలుగా చంద్రబాబు ప్రచార ఆర్భాటం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అవుతోందని, కేవలం ప్రచార ఆర్భాటానికే చంద్రబాబు పరిమితం అవుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు జగన్ అందించిన సంక్షేమం కంటే రెట్టింపు సంక్షేమాన్ని అందిస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు, పవన్ కల్యాణ్ ప్రచారం చేశారన్నారు. ఈ 10 నెలల్లో ఒక్క పథకాన్ని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. సిలిండర్లు మాత్రమే అరకొరగా అందిస్తున్నారని తెలిపారు. పాత సీసాలో కొత్త సారా అన్నట్లు కొత్త కొత్త పేర్లతో ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఉగాది రోజున పీ%-%4 అంటూ నినాదం తీసుకొచ్చారని, ధనవంతులు పేదలను దత్తత తీసుకోవడం కొత్తేమీ కాదన్నారు. చంద్రబాబు చెబుతున్న పీ%-%4 కాన్సెప్ట్ అంతా ఓ బూటకం.. నాటకం అని మండిపడ్డారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉండగా ఎమ్మెల్యేలు గ్రామాలను దత్తత తీసుకున్నారని, ఆ తర్వాత గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. చెప్పిన అపద్ధాన్ని మళ్లీ చెప్పకుండా చంద్రబాబు కాలయాపన చేస్తున్నారన్నారు.

### భ్రమల్లో తేలుతున్న చంద్రబాబు

రాష్ట్రంలో పేదరికం లేకుండా చేస్తానని చంద్రబాబు

6లో

## కురుబలపై దాడులు హేయనీయమైన చర్య... ఎంపీపీ హేమలత

- వైఎస్సార్‌సీపీ హయాంలో కురుబలకు దక్కిన గౌరవం
- కూటమి ప్రభుత్వం వచ్చి రాకనే కురుబలపై దాడులు,
- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న తెదేపా
- తెదేపా అరాచకాలకు ఆగకపోతే
- కురుబల నుంచి తిరుగుబాటు తప్పదు ఎంపీపీ హేమలత, కన్వీనర్ బాలపోతన్న



ఆత్మకూరు, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా బీసీ వర్గాలపై దాడులు, హత్యారాజకీయాలు పెరిగిపోయాయని జిల్లాలో కురుబలపై వరుస దాడులు జరుగుతున్నారని నీచ రాజకీయాలకు కూటమి నేతలు స్వస్తి పలకాలని.. లేదంటే కురుబ తిరుగుబాటు చవిచూడాల్సి వస్తుందని ఎంపీపీ సుబ్బర హేమలత, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలపోతన్న రాష్ట్ర కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కురుబ పార్వతమ్మ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం రోజున కురుబలపై జరుగుతున్న దాడులపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని కురుబలను సమిధలుగా వాడుకుంటూ ఓట్లు వేయించుకుని అధికారం చేపట్టగానే తిరిగి తమపైనే దాడులు చేసి హతమార్చడం పరిటాల కుటుంబానికే చెల్లుతుందని వారు ఆరోపించారు. గత పది నెలల కూటమి ప్రభుత్వ పాలనలో జిల్లాలో ఏదో ఒక మూలన నిత్యం కురుబలపై వరుసగా దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఇటీవల కాలంలో ఆత్మకూరు మండలం సిద్ధరాంపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త, కురుబ కులానికి చెందిన బాలన్నపై టీడీపీ నేతలు విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మరువకముందే మొన్న గుంతపల్లి నిన్న పాపిరెడ్డి పల్లెలో వరస దాడులు జరుగుతూనే ఉన్నాయని అధికారం చేపట్టినప్పటి నుండి కూటమి ప్రభుత్వం హత్య దాడులతో వీరంగం సృష్టిస్తున్నారని అనంతపురం రూరల్ పరిధిలోని పాపంపేట- విద్యారణ్యనగర్‌లో ఇటీవల పేదల ఇళ్లను జేసీబీలతో కొట్టేసి రోడ్డున పడేశారన్నారు. సర్వం కోల్పోయి రోడ్డు మీదకు వచ్చిన బాధితులకు అండగా నిలిచేందుకు వెళ్లిన కురుబ సామాజిక వర్గానికి చెందిన రిటైర్డు జడ్జి కిష్టప్పపై అనేది కూడా చూడకుండా దాడులకు పాల్పడడం ఏంటని వారు ప్రశ్నించారు. అలాగే గత వారం కిందట రామగిరి ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో ఎంపీడీఓ కార్యాలయానికి బీఫారం అందజేసేందుకు వెళ్లిన కురుబ కులానికి చెందిన అడ్వొకేటు పేరూరు నాగిరెడ్డిపై పరిటాల మూకలు దాడులకు పాల్పడడం ఏంటని ప్రశ్నించారు? రామగిరిలో టీడీపీకి ఒక ఎంపీటీసీ మాత్రమే ఉన్నా అధికారాన్ని అడ్డుపెట్టుకుని.. అడ్డదారిలో ఎంపీపీ పదవి చేజిక్కుంచుకోవాలని చూసిన పరిటాల కుటుంబానికి వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలు లొంగకపోవడంతో వాయిదా పడిందన్నారు. దీన్ని జీర్ణించుకోలేని పరిటాల కుటుంబం రామగిరి మండలంలోని పాపిరెడ్డిపల్లికి చెందిన జయచంద్రారెడ్డి ఇంటిపైకి దాడికి యత్నించడంతో అడ్డుకునీ సర్దిచెప్పడానికి ప్రయత్నించిన కురుబ కులానికి చెందిన లింగమయ్య, అతని కుమారులపై దాడి చేయడం అన్యాయమన్నారు. పరిటాల సునీత దగ్గర బంధువుల చేతిలో తీవ్రంగా గాయపడిన కురుబ లింగమయ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించడం అత్యంత బాధాకరమన్నారు. ఆ తరువాత కూడా బాధిత కుటుంబానికి బాసటగా నిలిచేందుకు ప్రయత్నించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ని మాజీ మంత్రి శ్రీమతి ఉషశ్రీ చరణ్ ని కురుబ కులానికి చెందిన మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ని జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి బోయ గిరిజమ్మ ను రాష్ట్ర కురుబ యువజన అధ్యక్షులు బిల్లే మంజునాథ్ తో పాటు పలువురిని పోలీసులతో హౌస్ అరెస్టు చేయించి అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యగా భావించారు.

### వైఎస్సార్‌సీపీలో అందలం, టీడీపీ ప్రభుత్వంలో హత్యలు.

గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా ప్రకాష్‌రెడ్డి ఉన్న సమయంలో కురుబలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, రాజ్యాంగబద్ధంగా ఉన్నత పదవులు కట్టబెట్టి అందలం ఎక్కించారని ఎంపీపీ హేమలత గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక కురుబలపై వరుస దాడులు, హత్యలు, మాట్లాడితే కేసులు పెట్టి పరిటాల కుటుంబం భయభ్రాంతులకు గురి చేస్తోందని ఆరోపించారు. ఇలాగే కొనసాగితే పరిటాల కుటుంబపై తిరుగుబాటు తప్పదని కన్వీనర్ బాలపోతన్న హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లాలోని కురుబ కులస్తులు అంతా మేలుకోవాలని.. లేదంటే మన కులం ఉనికి ప్రశ్నార్థకం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో

వైస్ ఎంపీపీ విజయకుమార్ నాయక్, కార్యకర్తలు గోరువ రాజశేఖర్, చిత్ర ఓబయ్య, బిల్లె గోపాల్, మజ్జిగ హనుమంతు, సనప సీనప్ప, మల్లయ్య, మజ్జిగ రాజగోపాల్, గొరువ మధు, పిల్లల మారుతి, పిల్లల ఎర్రిస్వామి, సబ్బర మారుతి, సుబ్బర గంగాధర్ పాల్గొన్నారు.

## అందరికీ మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
మారుమూల గ్రామాల్లో సైతం ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తగు చర్యలు చేపడుతుందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలి నేని సురేంద్రబాబు పేర్కొన్నారు బుధవారం నియోజకవర్గంలోని కంబదూరు మండలం నూతిమడుగు గ్రామంలో1.94. కోట్ల రూపాయలతో మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు కు ముందుగా స్థానిక నాయకులు సురేంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మా-రుమూల గ్రామం మూతిమడుగు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు కావడం దానికి సంబంధించిన భవన నిర్మాణం ఏర్పాటుకు గల స్థలాన్ని మాజీ మంత్రి పివీ చౌదరి మనవడు డాక్టర్ పివి ఆదిశేషు గారు తన సొంత భూమి 1.22. ఎకరాలు ఆసుపత్రి నిర్మాణానికి గల స్థలం దానం చేయడం పట్ల ఎమ్మెల్యే సురేంద్రబాబు వారిని అభినందిస్తూ సంతోష దగ్గ పరిణామమని అభివర్ణించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబును స్థల దాతలు పివి కుటుంబ సభ్యులను స్థానిక నాయకులు దుశ్శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు ఈ కార్యక్రమంలో పివి కుటుంబ సభ్యులు స్థానిక నాయకులు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి అమిలి నేని లక్ష్మీనారాయణ మండల పార్టీ



కన్వీనర్ శివన్న మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు మాజీ ఎంపీపీ దండా వెంకటేశులు వైస్ ఎంపీపీ తలారి ఎర్రి స్వామి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోవింద్ చౌదరి మాజీ సర్పంచులు జయప్రకాష్ సుధామణి సురేంద్ర రామకృష్ణ నరసింహులు సత్యనారాయణ చౌదరి గ్రామ కన్వీనర్ ప్రకాష్ అబ్దుల్లా నాయకులు మంజునాథ్ అక్కులప్ప బయన్న కిషోర్ పీసీ నాగరాజు రామన్న లక్ష్మీనారాయణ రామాంజి రామన్న రమణ జయరాం తదితరులు పాల్గొన్నారు

## డిఈఐసి కేంద్రంలో ప్రపంచ ఆటిజం అవగాహన కార్యక్రమం

అనంతపురం, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
జిల్లా ప్రభుత్వాసుపత్రి -ఓపి నెం. 99 లో ఈరోజు ప్రపంచ ఆటిజం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఈ.బీ. దేవి గారు హాజరై, ఆటిజం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమాన్ని ఆర్ బి ఎస్ కే డి ఈఐ సి ఎన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డా. జి. నారాయణస్వామి పర్యవేక్షణలో నిర్వహించారు. అలాగే క్షేత్రస్థాయి జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం మనోవైద్య నిపుణులు డా. విశ్వనాథ్ రెడ్డి మరియు మానసిక వైద్య విభాగం నుండి వచ్చిన డా. రవి నాయక్ ,ఆటిజం వ్యాధి లక్షణాలు, పిల్లల్లో కనిపించే సమస్యలు, తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సా విధానాలు గురించి విశదంగా వివరించారు.


క్లినికల్,చైల్డ్ సైకాలజిస్ట్ శ్రీ. సుందరరావు సిరిగిరి ఆటిజం ఉన్న పిల్లల మానసిక, సామాజిక అభివృద్ధి కోసం తల్లిదండ్రులు పాటించాల్సిన మార్గదర్శకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఐ సి లో అందించే థెరపీ సేవల గురించి ఆటిజమ్ పిల్లల తల్లిదండ్రులు అందరికీ అర్థమయ్యేలా స్కిట్ రూపంలో



ప్రదర్శించి థెరపీ విధానాలను కళ్లకు కట్టినట్టుగా చూపించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. అలాగే, ఆటిజం కలిగిన పిల్లల అభివృద్ధికి తోడ్పడే విధంగా డిఈఐసి బృందం ఉచితంగా కలర్ బుక్స్, స్కెచ్ పెన్సిల్స్, కలర్ క్రేయాన్స్ పంపిణీ చేసింది. ఈ కార్యక్రమానికి ఆలంబన జనార్ధన్ గారు, సహృదయ సేవా సమితి బాలకృష్ణ గార్లు ఉచిత భోజన ఏర్పాట్లు చేశారు. డి ఈ ఐసి బృందం సమిష్టిగా పనిచేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ఆటిజం ఉన్న పిల్లల తల్లిదండ్రులకు మానసిక ధైర్యం కల్పించడంతో పాటు, వారికి అందుబాటులో ఉన్న చికిత్సా విధానాలను వివరించడమైనది

## అర్హులైన ప్రతి ఒక్కరికి నిలబట్టాలు అందిస్తాం : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
గార్లదిన్నె మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్డిఓ కేశవ నాయుడు మరియు మండల అధికారులతో కలిసి పాల్గొని ప్రజల నుంచి నేరుగా వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించిన నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ కు సంబంధించిన అర్జీలు అధికంగా వచ్చాయని తెలిపారు. గత ప్రభుత్వం రీ-సర్వే పేరుతో చేసిన భూ తప్పిదాలు గురించి, భూ యజమానులు కు తెలియకుండా భూ మార్పిడి, ముఖ్యంగా ఎస్సి, ఎస్టీ, బలహీన వర్గాల భూములు పై దౌర్జన్యాలు చేసిన సంఘటనల పై వినతులు వచ్చాయని,వీటన్నింటి పై విచారణ జరిపించాలని అధికారులకు ఆదేశించారు.

గత వైసీపీ ప్రభుత్వం గ్రామాల్లోని నీటి ఓవర్ హెడ్ ట్యాంక్ ల నిర్వీర్యం చేయడంతో గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య పరిష్కారం చేయాలని ఆర్.డబ్ల్యు.యస్. అధికారులును ఆదేశించారు. గ్రామాల్లోని మురికి కాలువలు శుభ్రం గురించి, వీధి లైట్లు గురించి ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని తెలిపారు.

అలాగే అనర్హులకు ఇంటి పట్టాలు ఇచ్చినట్లు ప్రజలు తెల్పడంతో, కాలనీలలో ఇచ్చిన ఇంటి పట్టాల గురించి విచారణ చేపట్టాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం తరపున అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు ఇచ్చి, పక్కా గృహాలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు.



## పార్టీ బలోపేతానికి కృషి చేయండి



అనంతపురం, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నూతనంగా నియమితులైన ఎస్సి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెన్నోబులేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి గా నియమితులైన ఎగ్గుల శ్రీనివాస్ లకు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. బుధవారం వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను వారు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వై-యస్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తుంపు తప్పకుండా ఉంటుందన్నారు.

## జేఈ ఎగ్జామ్ రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన కోటి గంటి నబి రసూల్



తాడిపత్రి , ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
2 - 4 - 2005 తేదీన బుధవారం ఉదయం 9 గంటలకు ఎగ్జామ్ టైం అయాన్ డిజిటల్ కాలేజీ వైజయంతి భవన్ కానూరు విజయవాడ
మీ తల్లిదండ్రుల ఆశ నెరవేర్చాలని మీరు చదువుతున్న కాలేజీ కి మంచి పేరు తేవాలని మీకు మంచి ఉద్యోగాలు రావాలని మనసారా కోరుకుంటూ కోటి గంటి నబి రసూల్ సమాచార హక్కు చట్టం సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మరియు నూర్ భాషా ముస్లిం (దూదేకుల) గౌరవ అధ్యక్షులు అభినందనలు తెలుపుతూ ఆల్ ది బెస్ట్ అంటూ విద్యార్థులకు జేఈ ఎగ్జామ్ రాసిన విద్యార్థులు మౌర్య గౌతమ్ కోటేగంటే జావీద్ భాష వంశీ దినేష్ చరణ్ వలి మస్తాన్ ఎగ్జామ్ రాసిన వారు

## కష్టా కాలంలో డాక్టర్ వృత్తికీ న్యాయం చేయడంలో వంశీ హాస్పిటల్. డాక్టర్. విజయ్ పాల్ రెడ్డి.

అనంతపురం, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
అనంతపురంలో వంశీ హాస్పిటల్నందు కరోనా కాలంలో ఉమ్మడి జిల్లాలో వుండే కరోనా తో బాధ పడుచున్న వారికీ తమ దైన సేవ చేయడంలో సమాజానికి మంచి సేవకు గాను ఉన్న ప్రముఖ. య-ఎమ్. జి. జి. పి. ఇండియా ఫౌండేషన్ వారుఅనంతపురం ప్రముఖ హాస్పిటల్ వంశీ హాస్పిటల్ విధులు నిర్వహించున్న ప్రముఖ డాక్టర్. విజయ్ పాల్ రెడ్డికి ఈ అవార్డు ప్రకటించడం జరిగింది. అత్యవసర వైద్యశాస్త్ర నిపుణుడు డా. విజయ్ పాల్ రెడ్డి సమాజంకి మరియు కోవిడ్ సమయంలో చేసిన విశిష్ట సేవలకు గాను యమ్. జి. జి. పి ఇండియా ఫౌండేషన్ వారు మహాత్మ గాంధీ గ్లోబల్ శాంతి అవార్డు ఇచ్చి సత్కరించారు. ఆయన 150 సార్లు ఉచిత మెడికల్ క్యాంపులుబీ 42 సార్లు రక్త దానంబీ చనిపోయిన రైతు కుటుంబాలకి, చదువుతున్న విద్యార్థులకి మరియు డబ్బులేకుండ ఇబ్బంది




పడుతున్న రోగులకు ఆర్థిక సహాయంబీ కోవిడ్ లాక్ డౌన్ సమయంలో అవసరం ఉన్న ప్రజలకు ఆర్థిక మరియు ఇంటి సరుకులు సహాయం చేయడం జరిగింది. ఈ విశిష్ట సేవలకు గాను డా. విజయ్ పాల్ రెడ్డి కి ఈ అవార్డు రావడం పట్ల ఆయన కుటుంబ, బంధు, మిత్రులు ఆనందం వ్యక్తంచేశారు.

## శ్రీ సంగమేశ్వర నూతన రథ నిర్మాణానికి భారీ విరాళాలు అందజేత

కూడేరు, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ జోడి లింగాల శ్రీ సంగమేశ్వర స్వామి పురాతన కాలం నాటి రథం శిథిలావస్థకు చేరుకోవడంతో భక్తుల పెద్ద ఎత్తున విరాళాలను అందజేస్తున్నారు. నూతన రథనిర్మాణానికి సంకల్పించిన స్థానిక గ్రామ పెద్దలకు భక్తులు సహకారాన్ని అందిస్తున్నారు.దానితో ఏప్రిల్ లో జరగబోయే శ్రీ సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు నూతన రథ నిర్మాణా పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. శ్రీ సంగమేశ్వర స్వామి ఆశీస్సులతో కూడేరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు మంగమ్మగారి నారమ్మ , రాజప్ప 80116 రూలు , అనంతపురం ఆదిమూర్తి నగర్ సంజీవిని హాస్పిటల్ వారు 25000 లు, బలిజ సం-ోజమ్మ భర్త రామకృష్ణయ్య, 100116/( అక్షరాల ఒక



లక్ష నూట పది హారు రూపాయలు) శ్రీ సంగమేశ్వర నూతన రథ నిర్మాణానికి విరాళాన్ని గుడి ఆవరణంలో స్థానిక గ్రామ ప్రజలకు పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా విరాళాన్ని అందించిన దాతలకు ఆలయ సన్నిధి తో శాలవాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో కరణం నాగరాజు, కుమ్మర వెంకటరమణ, అంకే సంగప్ప,అంకే రమేష్, మల్లికార్జున, చాకలి ఈశ్వరయ్య, ఆమిద్యాల రాము, తోపుదుర్తి రామచంద్రప్ప,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంగమేశ్వర నూతన నిర్మాణానికి 5116 రూ లు విరాళాన్ని అందజేసిన చత్ర నాయక్



కూడేరు, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ జోడి లింగాల శ్రీ సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి కూడేరు గ్రామానికి చెందిన చిత్ర నాయక్ 5116 రూ లు విరాళాన్ని గుడి ఆవరణంలో స్థానిక గ్రామ ప్రజలకు పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సన్నిధి తో చత్రి నాయక్ కు శాలవాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుమ్మర వెంకటరమణ, అంకే సంగప్ప,అంకే రమేష్, మల్లికార్జున, చాకలి ఈశ్వరయ్య, ఆమిద్యాల రాము, తోపుదుర్తి రామచంద్రప్ప,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన పయ్యావుల శ్రీనివాసులు



ఉరవకొండ, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
అనంతపురం రామనగర్ లో మన ప్రియతమ నేత గౌరవనీయులు శ్రీ పయ్యావుల శ్రీనివాసులు గారు నియోజకవర్గంలోని దాదాపు 20 మందికి 18,44,357 - 00 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు పయ్యావుల సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఫ్రీ హోల్డ్ రెండవ విడత రీసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

అనంతపురం, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి బుధవారం రెవెన్యూ సదస్సుల పిజిఆర్ఎస్, రీసర్వే, ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు సీసీఎల్ఏ నక్కల ప్రభాకర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.
అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు సీసీఎల్ఏ నక్కల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో రీసర్వేకి సంబంధించి మొబైల్ యాప్ ను ఆర్ఎస్ డీటీలు, విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలు, లాగిన్ అయి ఈ సర్వే కి సంబంధించిన పనులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసేవిధంగా చూడాలని, తద్వారా ఈ సర్వే చేపడుతున్న పనులను, వాటి స్థితిగతులను తెలుసుకొనుటకు సులభతరంగా ఉంటుందన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పూర్తి చేయాలని, ఫ్రీ హోల్డ్ వెరిఫికేషన్ పూర్తిచేయాలన్నారు. రెండో విడత రీసర్వేకు సంబంధించి గ్రామ-సభల ద్వారా ఎంపిక చేసి పూర్తిగా మండలానికి రెడు గ్రామాలను ఎంపిక చేసిన వెంటనే రీ సర్వే పనులు ప్రారంభించాలన్నారు.
అలాగే భూముల రీసర్వే పై ప్రత్యేక శ్రద్ధ వహించి పకడ్బందీగా నిర్వహించాలని, నివేదికలు పంపాలని, నివేదికల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయంపై క్షేత్రస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. భూముల రీసర్వే ప్రక్రియ రెవెన్యూ శాఖలో అతి ముఖ్యమైన అంశమన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించకుండా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వక క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు తయారు చేసి



పంపాలన్నారు. ఇందుకు ఆయా తహసీల్దార్, విఆర్ఓలు భాద్యతగా నిర్వహించాలన్నారు. విలేజ్ బౌండరీ, గ్రౌండు బౌండరీ తప్పనిసరిగా చేయాలని అన్నారు.
అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి కలెక్టర్ల సమావేశం తరువాత జిల్లాలో ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏ విధంగా పరిష్కరించాలని ఒక వర్క్ షాప్ ను క్షేత్రస్థాయిలో నిర్వహించి వారి వద్దనుండి వచ్చిన సలహాలు సూచనలను తీసుకొని వాటిని పరిష్కరించేందుకు సిసిఎల్ఏ గారికి పంపడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు.
అలాగే జిల్లాలోని ముగ్గురు బెస్ట్ తాసిల్దార్లు, డీటీలు, ఆర్ ఐలు, వీఆర్వోలను గుర్తించి వారితో సమావేశాలను ఏర్పాటు వారికి ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వారికి ఈ పనులను అప్పగించే విధంగా చూడాలని డిఆర్ఓను ఆదేశించారు.
ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ,మలోల, సర్వే ఏడి రూప్ల నాయక్, పిజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, తదితరులు పాల్గొన్నారు

## మీ అరాచకాలు ఎదుర్కొనేందుకు సిద్ధం

ఐదవ పేజి తరువాయి

ప్రగల్భాలు పలుకుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. 2029 నాటికి పేదరికం లేకుండా చేస్తానని, 2047 నాటికి కుటుంబ తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు భ్రమల్లో తేలిపోతూ ప్రజలను ఊహాలోకంలో తిరిగేలా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో ఎంత మంది పేదరికంలో ఉన్నారో ప్రకటించాలన్నారు. ధనవంతులను పేదలకు అనుసంధానం చేస్తానని చెప్పడం మరోసారి ప్రజలను మోసం చేయడానికేనని అన్నారు.

సీఎం హోదాలో చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదం

జగన్ ఐదేళ్లలో నొక్కిన బటన్లన్నీ తాను పింఛన్ల కోసం నొక్కిన బటన్‌తో సమానం అని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అనంత తెలిపారు. ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్ బటన్ నొక్కితే నేరుగా రూ.2.72 లక్షల కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళ్లాయన్నారు. ఎక్కడా దళారులు, మధ్యవర్తులు, అవినీతికి ఆస్కారం లేకుండా పాలన సాగించారని తెలిపారు. భవిష్యత్‌లో చంద్రబాబు అందించే పథకాలను ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. మళ్లీ మధ్యవర్తులను రంగంలోకి దించుతారా? అని అడిగారు. 2004 వరకు చంద్రబాబు సీఎంగా ఉన్నారని, కానీ ఏనాడూ శాచ్యులేషన్ పద్ధతిలో పథకాలను తీసుకురాలేదన్నారు. తొలిసారిగా వైఎస్ రాజశేఖరరెడ్డి పింఛన్ల పంపిణీలో శాచ్యులేషన్ తెచ్చారని, ఆ తర్వాత వైఎస్ జగన్ ఒక అడుగు ముందుకు వేసి అన్ని సంక్షేమ పథకాలను శాచ్యులేషన్ పద్ధతిలో అందించారని గుర్తు చేశారు.

10 నెలల్లో 3 లక్షలకు పైగా పింఛన్ల కోత

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల 34 వేల 742 పింఛన్‌దారులు ఉండేవారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో 63 లక్షల 27 వేల మందికి మాత్రమే పింఛన్ మంజూరు చేశారని తెలిపారు. అంటే 10 నెలల వ్యవధిలోనే ఏకంగా 3 లక్షలకు పైగా పింఛన్లను కోత పెట్టారన్నారు. ఒక్క అనంతపురం నగరంలో మాత్రమే వెయ్యి మందికి పైగా పింఛన్లు తొలగించారని తెలిపారు. రీసర్వే పేరుతో దివ్యాంగుల పింఛన్లలోనూ కోతలు పెడుతున్నారన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పింఛన్ల కోసం రూ.27 వేల కోట్లు కేటాయించారని, వాస్తవానికి ఇప్పుడున్న పింఛన్‌దారుల కోసమే రూ.33,800 కోట్ల అవసరం అవుతాయని చెప్పారు. దీన్ని బట్టి భవిష్యత్‌లో పింఛన్లలో మరింత కోత తప్పదని తెలుస్తోందన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల మందికి పైగా కొత్త పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 17 లక్షల నుంచి 20 లక్షల మంది ఉన్నారని, వాళ్లకు పింఛన్లు ఎప్పుడు ఇస్తారు? అని అన్నారు.

తల్లికి వందనంలోనూ కోతలే..!

తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు తొలి ఏడాది ఈ పథకాన్ని అమలు చేయలేదని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ ఏడాది మేలో తల్లికి వందనం అందిస్తామని చెప్పడం వెనుక లబ్ధిదారుల్లో కోత పెట్టే ఆలోచన ఉందని అనుమానం వ్యక్తం చేశారు. సాధారణంగా జూన్ మాసంలో స్కూళ్లు తెరిచాక ఆ నెలాఖరుకు ఎంత మంది విద్యార్థులు ఉన్నారన్న వివరాలు వస్తాయని తెలిపారు. అయితే స్కూళ్లు తెరుచుకోకముందు ఇస్తామని చెప్పడం అంటే ప్రజలను మరోసారి మోసం చేస్తూ కోతలు పెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఇక 19 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు లేదా నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ 10 నెలల్లో ఒక్క నిరుద్యోగికైనా రూ.3 వేలు ఇచ్చారా? అని అడిగారు. 10 నెలలకు గాను ఒక్కో నిరుద్యోగికి రూ.30 వేలు చంద్రబాబు బాకీ పడ్డారన్నారు. రైతులకు ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి తొలి ఏడాది ఎగనామం పెట్టారన్నారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని తెలిపారు. ఒక వైపు కరువు, మరోవైపు అరకొర పండిన పంటలకు గిట్టుబాటు ధర అందడం లేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు అమాంతం పెరుగుతున్నా రైతులు పండించిన పంటకు మాత్రమే ధర రావడం లేదన్నారు. దళారులు రాజ్యం ఏలుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర వహిస్తున్నట్లు చెప్పారు.

## జగనన్నకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన ఆలూరు సాంబ శివారెడ్డి

శింగనమల, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని తాడేపల్లి పార్టీ కార్యాలయంలో స్వయంగా కలసి వైఎస్సార్సీపీ ఎన్.ఆర్.ఐ వింగ్ కో-ఆర్డినేటర్ పదవిని ఇవ్వడం పట్ల ఆలూరు సాంబ శివారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

ఎన్.ఆర్.ఐ వింగ్ కో- ఆర్డినేటర్ మాట్లాడుతూ..

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభమైన తొలి రోజు నుండి, జగనన్న నాయకత్వంపై నమ్మకం పెట్టుకుని, నిరంతరంగా పార్టీ కార్యాచరణలో పాల్గొంటూ, అంకితభావంతో పనిచేశానన్నారు. తన రాజకీయ జీవితం మొత్తాన్ని అధినేత జగనన్న ప్రజా సంక్షేమ దిశలో సాగించిన పోరాటానికి అంకితం చేశానన్నారు.



ఈ బాధ్యత నాకు పెద్ద గౌరవంగా, అలాగే కొత్త బాధ్యతగా భావిస్తున్నాను.
ఇప్పుడు ఎన్.ఆర్.ఐ వింగ్ బాధ్యతను తీసుకున్న త-రువాత, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైఎస్సార్సీపీ అభిమానులను ఒకే తాటి పైకి తీసుకురావడానికి అదే నిబద్ధతతో కష్టపడి పని చేస్తానని చెప్పడం జరిగింది.

## ఏప్రిల్ 8వతేదీన అనంతపురము జెడ్పి హాలు నందుజరిగే హర్టికల్చరల్ రాష్టసధస్సును జయప్రధముచేయండి

శింగనమల, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సింగనమల సిపిఐ కార్యాలయంలో హార్టికల్చర్ రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దఫేధార్ చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,
వెనుకబడిన ప్రాంతాలలో పండ్ల తోటల పెంపకాన్ని అభివృద్ధి చేస్తామనిప్రభుత్వము చెప్పడం జరిగింది అందులో భాగంగాఅనంతపురము జిల్లాను హార్టికల్చర్ హబ్ కు విస్తృతంగా నిధులు విడుదల చేయాలనిఅనంతపురం జిల్లా మెట్ట ప్రాంతం అందుకోసం నీటు తడులు తట్టుకునే పండ్ల మొక్కలనుఅభివృద్ధిచేయాలి, ఉద్యాన పంటలను జిల్లాలో రైతులు కష్టపడి పండ్లు కూరగాయలు పండిస్తే గిట్టుబాటు ధర లేక మరోపక్క కోల్డ్ స్టోరేజ్ లులేక పంటలు గిట్టుబాటు లేకున్నా నష్టానికి అమ్ముకోవడం జరుగుతున్నది మరోపక్క దళారుల వ్యవస్థ అధికమవుతున్నది అందు కోసం పండ్లు కాయగూరలు పండించే రైతుల సమస్యలపైడ్రైల్యాండ్ హార్టికల్చరల్ సమస్యలపై సదస్సు జరుగుతున్నది కావున రాష్ట్ర వ్యాప్తంగా రైతులు కౌలు



రైతులు హాజరవుతున్నారు అందుకోసంఈ నెల8వ తారీఖున జిల్లాకేంద్రములోని జెడ్పి హాలు నంధు జరిగే రాష్టస్థాయి హార్టికల్చరల్ సధస్సుజరుగుతుంది కావున జిల్లా వ్యాప్తంగా రైతులు కౌలురైతులు వచ్చి సదస్సులో సలహాలు సూచించి సధ-స్సును జయప్రదం చేయవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ద్వారా కోరడమైనది.
ఈ కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, రైతు సంఘం నాయకులు నారప్ప, చిదంబరప్ప, షేక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో వంద శాతం సాధారణ డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకుంటాం...

శింగనమల, ఏప్రిల్ 2 (అనంత ప్రభ)
ప్రభుత్వ ఆసుపత్రులలో 100 శాతం సాధన డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకుంటామని సీహెచ్ సీ వైద్య అధికారి డాక్టర్ రోహినాథ్ తెలియజేశారు.
శింగనమల సీహెచ్ సీ వైద్యశాలలో ఎర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ రోహానాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపీలు, మాతా శిశు సేవలు పెంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్గా పరీక్షలు నిర్వహించి వంద శాతం సాధారణ డెలివరీలు జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి చెకప్, ప్రపవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడాలని ఇందుకు గాను క్షేత్రస్థాయిలో తరిమెల పీహెచ్ సీ వైద్యఅధికారి డాక్టర్ శంకర్ నాయక్ మరియు డాక్టర్లు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రతి



గర్భిణి మహిళలకు ప్రతి సోమ,శుక్రవారాలు రెండు రోజులు పరీక్షలు అందుబాటులోకి తీసుకవస్తామని తెలియజేశారు. మండలంలో మాత శిశు సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు,100 శాతం సాధారణ కాన్పులు,వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పూర్తిగా సాధిస్తామని తెలిపారు.









# లేత కొబ్బరితో.. మతిపోగొట్టే అందం మీ సొంతం..!



వేసవికాలంలో బెస్ట్ రిఫ్రెష్‌మెంట్ డ్రింక్ కొబ్బరి నీళ్లు. కొబ్బరి నీళ్లు తాగిన తర్వాత.. లోపల ఉండే లేత కొబ్బరి గుంజు చాలామంది ఇష్టంగా తింటూ ఉంటారు. లేత కొబ్బరిలోని పోషకాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. లేత కొబ్బరి ఆరోగ్యానికే కాదు, సౌందర్య సంరక్షణకూ సహాయపడుతుంది. దీనిలోని పోషకాలు చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. లేక కొబ్బరిని మీ బ్యూటీ కేర్‌లో ఎలా యాడ్ చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

చర్మానికి తేమనందిస్తుంది..

లేత కొబ్బరి చర్మానికి అద్భుతమైన మాయిశ్చరైజర్. దీనిలో ఫ్యాటీ యాసిడ్స్ మెండుగా ఉంటాయి. ఇవి చర్మంలోని తేమను లాక్ చేయడానికి సహాయపడతాయి. లేత కొబ్బరి చర్మాన్ని మృదువుగా, హైడ్రేట్‌గా ఉంచుతుంది.

యాంటీ ఏజింగ్ గుణాలు..

లేత కొబ్బరిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి వృద్ధాప్య ఛాయలు త్వరగా రాకుండా అడ్డుకుంటాయి. ముఖంపై ముడతలు, గీతలను తొలగించి.. యవ్వనంగా కనిపించేలా చేస్తాయి.

చర్మాన్ని శాంతపరుస్తుంది..

లేత కొబ్బరిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది చర్మంపై చికాకుగా ఉంటే.. దాన్ని శాంతపరుస్తుంది. మొటిమలు, దద్దుర్లు, మంటను తగ్గిస్తుంది. మొటిమల వల్ల కలిగే నొప్పి, చికాకును తగ్గిస్తుంది.

చర్మ సమస్యలకు చెక్..

లేత కొబ్బరిలో యాంటీమైక్రోబయల్ లక్షణాలు మెండుగా ఉంటాయి. ఇవి బ్యాక్టీరియా, ఫంగస్ వల్ల కలిగే చర్మ సమస్యలను చికిత్స చేయడంలో సహాయపడతాయి. . ఇది చర్మంపై హానికరమైన సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధిస్తుంది.

జుట్టు ఎదుగుదలను ప్రోత్సహిస్తుంది..

లేత కొబ్బరిలో విటమిన్లు, మినరల్స్ మెండుగా ఉంటాయి. ఇవి జుట్టు ఆరోగ్యంగా పెరగడానికి సహాయపడతాయి. హెయిర్ ఫోలికల్స్‌కు పోషణనిస్తుంది, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.

పట్టులాంటి జుట్టు..

లేత కొబ్బరిలోని పోషకాలు జుట్టును మృదువుగా, మెరిసేలా చేస్తాయి. ఇది జుట్టు చిట్లడాన్ని, డ్రై హెయిర్‌ను నివారిస్తుంది.

చుండ్రును నియంత్రిస్తుంది..

లేత కొబ్బరిలో యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి ఫంగస్ కారణంగా ఎదురయ్యే చుండ్రు సమస్యను నియంత్రిస్తుంది.



ఈ వేసవిలో చల్లగా ఉండే పానీయాల వెంట పడుతూ ఉంటారు. రుచికరమైన కోల్డ్ కాఫీ సీమ చేస్తూ పని చేసుకుంటుంటే అద్భుతంగా ఉంటుంది. కానీ కోల్డ్ కాఫీ రుచి మాత్రమే కాదు బరువుని కూడా ఇస్తుంది. ఎందుకంటే ఇది కేలరీలు అధికం. బరువు తగ్గాలి, చల్లగా ఉండాలంటే ఈ వెరైటీ కాఫీలు ట్రై చేసి చూడండి. సంథింగ్ స్పెషల్ కావాలనుకునే వారికి ఈ కాఫీలు ఉత్తమ ఎంపిక. ఇవి తాగారంటే బరువు పెరుగుతారనే ఆలోచన భయం ఉండదు. పైగా చల్లని పానీయాలు ఆరోగ్యాన్ని ఇస్తాయి. శరీరాన్ని చల్లగా ఉంచుతాయి.

కోల్డ్ బ్రూ

కోల్డ్ బ్రూయింగ్ అనేది కాఫీ గింజలను గది ఉష్ణోగ్రత నీటిలో 20 గంటల కంటే ఎక్కువ సేపు ఉంచి కాఫీని తయారు చేసే పద్ధతి. ఈ బ్రూయింగ్ పద్ధతికి ఎక్కువ సమయం పడుతుంది. కానీ ఇంట్లో ఈ కాఫీని తయారుచేయడానికి చాలా సులభమైన పద్ధతి ఒకటుంటుంది. దీన్ని తయారు చేసుకోవడం చాలా సులభం. ఎటువంటి పరికరాలు అవసరం లేదు. మీరు చేయాల్సిందల్లా 1:12 నిష్పత్తిలో రాత్రిపూట నీటిలో కాఫీ గింజలు నానబెట్టుకోవాలి. అంటే ఒక కేజీ కాఫీ పొడి తీసుకుని అందులో 12 లీటర్ల నీటిని పోసుకోవాలి. ఇలా చేసిన దాన్ని 7-8 రోజుల పాటు రిఫ్రిజిరేటర్ లో స్టోర్ చేసుకోవచ్చు. ఈ కాఫీ తియ్యగా ఉండాలనుకుంటే డానికి కొన్ని సిట్రిక్ రుచులు, స్వీటేనర్లు కూడా జోడించుకోవచ్చు.

దాల్చిన చెక్క కాఫీ

దాల్చిన చెక్కతో టీ చేసుకుంటే చాలా మంచిది. మధుమేహులకు ఇది చక్కని ఎంపిక. ఇప్పుడు అలాగే దాల్చిన చెక్క కాఫీ చేసుకోవచ్చు. ఒక కప్పు బ్లాక్ కాఫీలో చిటికెడు దాల్చిన చెక్క కలిపేయండి. అది మీ కొవ్వుని కాల్చేస్తుంది. జీవక్రియ రేటుని పెంచుతుంది. దాల్చిన చెక్కలోని కెఫీన్, యాంటీ ఆక్సిడెంట్ల కలయిక బరువు తగ్గింపు ప్రక్రియని వేగవంతం చేయడంతో సహాయపడుతుంది.

ఐస్డ్ ఆమెరికానో

ఇంట్లో సింపుల్ గా చేసుకోగలిగే అద్భుతమైన కాఫీల్లో ఇది ఒకటి. ఒక గ్లాసు నీళ్ళు తీసుకుని అందులో ఐస్, కొంచెం నీళ్ళు కలపాలి. అందులో ఎస్ప్రెస్సో డబుల్ షాట్ వేసుకోవాలి. ఇందులో తక్కువ కొవ్వు ఉన్న బాదం పాలు, స్వీటేనర్ ను జోడించుకుని తాగొచ్చు.


నిమ్మకాయ కాఫీ

ఒక కప్పు కాఫీలో నిమ్మరసం, దాల్చిన చెక్క వేసుకుంటే నిమ్మకాయ కాఫీ రెడీ అయిపోతుంది. ఇది కొవ్వుని కాల్చే ప్రక్రియను వేగవంతం చేయడంలో సహాయపడుతుంది. ఈ పానీయం జీవక్రియ రేటుని పెంచుతుంది. శరీరం నుంచి విష వ్యర్థాలని బయటకి పంపద్యంలో సహాయపడుతుంది.

పాలు ఆధారిత ఐస్డ్ లాట్

ఐస్డ్ లాట్ అనేది వేసవిలో సరేరాన్ని చల్లబరిచే ఎస్ప్రెస్సో పానీయం. తక్కువ కొవ్వు పాలు, ఎస్ప్రెస్సో కలిపో తయారు చేస్తారు. 45 ఎంఎల్ ఎస్ప్రెస్సో, 150 ఎంఎల్ తక్కువ కొవ్వు పాలు, 70 గ్రాముల ఐస్ క్యూబ్స్ ఇందులో వేసుకోవాలి. గ్లాసులో ఐస్ ముక్కలు వేసుకుని దాని మీద చల్లటి పాలు పోసుకోవాలి. డబుల్ షాట్ ఎస్ప్రెస్సో ని కొద్ది కొద్దిగా వేసుకుని బాగా కలుపుకోవాలి. అంతే ఎంతో టేస్టీ ఐస్డ్ లాట్ కాఫీ రెడీ అయిపోతుంది. ఇందులో కాస్త స్టెవియా జోడించుకోవచ్చు. ఇందులో మంచి ట్విస్ట్ కోసం వెనీలా, కారామెల్, హాజెల్ నట వంటి రుచులు కూడా జోడించుకోవచ్చు.

# ఒత్తిడి తగ్గించుకోవాలా? మాగిన అరటిపండు తినేయండి - ఇంకా లాభాలెన్నో!



ఎల్లో కలర్ లో నిగనిగలాడుతూ ఉంటేనే కొంతమంది అరటి పండ్లు తింటారు. వాటి మీద ఏ కొంచెం మచ్చ కనిపించినా, పండిపోయినా తినకుండా పక్కన పడేస్తారు. మాగిన అరటి పండు తినాలంటే చాలా మందికి అసలు నచ్చదు. వాసన, రంగు చాలా వేరుగా ఉంటుంది. కానీ మాగిన అరటి పండు వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ పండులో విటమిన్లు, ఫైబర్, కాల్షియం, ఐరన్, పొటాషియం వంటి పోషకాలు ఉన్నాయి. బాగా పండిన అరటి పండులో ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాదు బాగా పండిన అరటిపండులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అనేక వ్యాధుల నుంచి బయటపడేందుకు ఇవి సహాయపడతాయి.

కణాలు దెబ్బతినకుండా నిరోధిస్తుంది

జీర్ణం సులభం

మాగిన అరటి పండులో ఉండే స్టార్చ్ ఫ్రీ షుగర్ గా మార్చబడుతుంది. దీని వల్ల సులభంగా జీర్ణమవుతాయి. వీటిని తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి కూడా అందుతుంది. జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉన్నవాళ్ళు పండిన అరటిపండ్లు ఎక్కువగా తీసుకోవాలి.

గుండెకి మేలు

అతిగా పండిన అరటిపండ్లు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటుని నియంత్రించడంలో సహాయపడతాయి. ఇవి తింటే కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

గుండె మంట తగ్గిస్తుంది

ఇవి తింటే గుండెల్లో మంట సమస్యను అధిగమించవచ్చు. నిజానికి ఇవి యాంటాసిడ్ గా పని చేస్తాయి. ఇందులో ఉండే గుణాలు పొట్ట లోపలి పొరను హానికరమైన యాసిడ్స్ నుంచి రక్షిస్తాయి. ఇవి తింటే ఎసిడిటీ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.

క్యాన్సర్ ని నివారిస్తుంది

బాగా పండిన అరటి పండ్ల తొక్కపై ప్రత్యేక రకమైన పదార్థం ఏర్పడుతుంది. దీన్ని ట్యూమర్ నెక్రోసిస్ ఫ్యాక్టర్ అంటారు. ఇది క్యాన్సర్, ఇతర అసాధారణ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది.

కండరాల నొప్పి తగ్గిస్తుంది

కండరాల నొప్పితో బాధపడుతుంటే మీకు పండిన అరటిపండు చక్కగా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో పొటాషియం ఉంటుంది. ఇది కండరాల నొప్పి, తిమ్మిరి నుంచి ఉపశమనం పొందటంలో సహాయపడుతుంది.

ఎన్ని తినాలి?

అరటిపండ్లలో అధికంగా ఫైబర్ ఉంటుంది. వీటిని అతిగా తింటే పొట్ట ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఎక్కువగా తింటే పళ్ళు పుచ్చిపోతాయి. నిద్ర ఎక్కువగా ఉంటుంది. మైగ్రేన్ ఉన్న వాళ్ళు రోజుకి ఒకటికి మించి తింటే ఇతర సమస్యలకు దారితీస్తుంది. అందుకే రోజుకి రెండుకు మించి అరటిపండ్లు తినకుండా ఉండటమే మంచిది. ఇది తిన్న తర్వాత గోరు వెచ్చని నీటిని తాగితే జలుబు, దగ్గు వంటివి రాకుండా ఉంటుంది.

# అతిగా ఆకలి వేస్తుందా? అందుకు ఈ ఐదు సమస్యలే కారణం

ఆకలిగా అనిపించడం సహజం. కానీ తిన్న తర్వాత కూడా ఇంకా ఆకలిగా ఉంటే ఇది ఆలోచించాల్సిన విషయమే. ఎందుకంటే ఆకలిగా అనిపిస్తూనే ఉంటే తలనొప్పి, చిరాకు, దృష్టిని కోల్పోవడం వంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. చాలా సార్లు విపరీతమైన ఆకలిగా ఉన్నప్పుడు అతిగా తినేస్తారు. దీని వల్ల బరువు పెరగడం, ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులుని తెచ్చి పెడుతుంది. మీరు కూడా అతిగా ఆకలి సమస్యలు ఎదుర్కొంటున్నారా? అయితే అందుకు ఈ ఐదు ప్రమాదకరమైన సమస్యలే కారణం కావొచ్చని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలి కొనసాగించడానికి ఆకలి ఉండాలి. అతిగా తినడం, ఆకలిగా ఉండటం రెంటింటిని సమతుల్యం చేయడానికి సరైన పద్ధతులు పాటించాలని వైద్యులు అంటున్నారు. అసలు తరచుగా ఆకలి వేయడానికి గల కారణాలు ముందు తెలుసుకోవాలి. అవేంటంటే...

తగినంత ప్రోటీన్ లేకపోవడం

మనం తీసుకునే ఆహారంలో ప్రోటీన్స్ కీలక పాత్ర పోషిస్తాయి. ఎక్కువ సేపు పొట్ట నిండుగా ఉంచుతాయి. ఆకలిని పరిమితం చేస్తాయి. పొట్ట నిండుగా ఉందని సూచించే హార్మోన్ల ఉత్పత్తిని పెంచడం ద్వారా పని చేస్తుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం 12 వారాల పాటు ప్రోటీన్ తీసుకున్న వారిలో అర్ధరాత్రి అల్పాహారం తినకుండా 50 శాతం తగ్గించిందని తేలింది. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మాంసం, గుడ్లు, చేపలు, పాలు, పాల ఉత్పత్తులు, చిక్కుళ్ళు, విత్తనాలు, తృణధాన్యాలు వంటి ప్రోటీన్ రిచ్ ఫుడ్స్ తినాలని సిఫార్సు చేస్తున్నారు.

తక్కువ ఫైబర్

శరీరంలోని ముఖ్యమైన అవయవాల సాధారణ పనితీరుకి ఫైబర్ తీసుకోవడం చాలా ముఖ్యం. తగినంత ఫైబర్ తీసుకోకపోతే దీర్ఘకాలికంగా జీర్ణక్రియలో ఇబ్బందులు ఎదురవుతాయి. దీన్ని అధిగమించాలంటే పండ్లు, కూరగాయలు, గింజలు, విత్తనాలు, చిక్కుళ్ళు, తృణధాన్యాలు వంటి అధిక ఫైబర్ ఆహారాలను తీసుకోవాలి. ఇవి ఆకలిని తగ్గించడంలో సహాయపడతాయి. పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉంచి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. ఫైబర్ తో కూడిన ఆహారం ఆకలిని తగ్గించే హార్మోన్లను విడుదల చేస్తుంది. షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది.

తగినంత నిద్రలేకపోవడం


ఆరోగ్యానికి నిద్ర చాలా ముఖ్యం, నిద్రలేమి అనేక వ్యాధులకు ప్రధాన కారణం. మెదడు, రోగనిరోధక వ్యవస్థ పనితీరుని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అప్పుడే గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి అనేక దీర్ఘకలిక్ అనారోగ్యాలు వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుంది. సరిగా నిద్రపోకపోతే శరీరం గ్రేలిన్ అనే ఆకలిని పెంచే హార్మోన్ ని విడుదల చేస్తుంది. గ్రేలిన్ స్థాయిలు ఎంత ఎక్కువగా ఉంటే అంత ఆకలిగా ఉంటారు. తగినంత నిద్ర ఉండటం వల్ల సంపూర్ణ భావన కలిగించే మరొక హార్మోన్ లెప్టిన్ సరిపడా ఉండేలా చేస్తుంది.

నీళ్ళు తాగకపోవడం

హైడ్రేషన్ గా ఉండటం చాల ఆముఖ్యం. మెదడు, గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. నీరు సరిగా తాగకపోతే శరీరంలోని శక్తి అంతా హరించేస్తుంది. అలసటగా అనిపిస్తుంది. నీరు తాగకపోతే తరచుగా ఆకలిగా అనిపిస్తుంది. దాహంగా అనిపించినా కాకపోయినా తప్పనిసరిగా 6-8 గ్లాసుల నీటిని తాగాలి.

ప్రాసెస్ చేసిన పిండి పదార్థాలు తినడం

బయట తినడానికి ఇష్టపడే వాళ్ళు తమ ఆరోగ్యం విషయంలో అనేక సమస్యలు ఎదుర్కోవాలి. ప్రాసెస్ చేసిన్ ఆహారాల్లో ఖనిజాలు, పోషకాలు ఉండవు. రొట్టె, పాస్తా వంటి వాటికి ఉపయోగించే తెల్లటి పిండిలో పోషకాలు శూన్యం. ఫైబర్ లేకపోవడం వల్ల శరీరం వాటిని త్వరగా జీర్ణం చేస్తుంది. ఫలితంగా ఆకలిగా అనిపిస్తుంది.



AP 4PG 03 04 2025 THURSDAY qxp_Layout 1 02-04-2025 10:22 PM Page 4



# బొమ్మరిల్లు బ్యూటీ జెనీలియాకు చేదు అనుభవం



టాలీవుడ్ సినిమా దగ్గర అతి తక్కువ కాలంలో మంచి ముద్ర వేసుకున్న హీరోయిన్ కొందరే కనిపిస్తారు. మరీ స్టార్ట్ హీరోయిన్స్ రేంజ్ లో కాకపోయినా వరుస అవకాశాలు పెద్ద హీరోస్ తో కూడా నటించే ఛాన్స్ లని కొట్టేసిన బ్యూటీస్ గా కొందరు కనిపిస్తారు. ఇంకా ఇంట్రెస్టింగ్ గా అలాంటి వారిలో స్కిన్ షో లాంటివి కూడా లేకుండా ఉన్నవారు లేకపోలేరు. కాగా ఇలా తెలుగు సినిమా దగ్గర తక్కువ కాలంలోనే మంచి ముద్ర వేసుకున్న అప్పటి జెనరేషన్ హీరోయిన్స్ లో జెనీలియా అంటే తెలియని వారు ఎవరూ ఉండకపోవచ్చు. మెయిన్ గా బొమ్మరిల్లు హాసినిగా జెనీలియా ఒక గుర్తుండిపోయే పాత్ర తెలుగు ఆడియెన్స్ కి అందించింది. కాగా తెలుగులో వరుస సినిమాలు అంతే కాకుండా వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ ని జెనీలియా అందుకోవడం విశేషం.

ఇలా మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తో ఆరెంజ్ అనే సినిమా చేసి అక్కడితో తెలుగు సినిమాకి దాదాపు స్వస్తి చెప్పేసింది. కాగా ఆ సినిమా హిట్ అయ్యి ఉంటే మరిన్ని అవకాశాలు వచ్చి ఉండేవి ఏమో కానీ అదే సినిమా దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ కాంబినేషన్ అని ఒకే చేసిందో ఏమో కానీ బొమ్మరిల్లు చిత్రంలో ఎంతో అలరించిన ఈమె ఆరెంజ్ సినిమాలో అప్పటి ఆడియెన్స్ మైండ్ సెట్ ని అంతే ఇరిటేట్ కూడా చేసింది. కాగా ఇపుడు ఈ సినిమా క్లాసిక్ అయ్యింది అది మరో విషయం కానీ ఆ సినిమా తర్వాత దాదాపు తెలుగు సినిమాలు మాత్రమే కాకుండా హిందీలో కూడా సినిమాలు జెనీలియా వదిలేసింది. అలా కొన్నాళ్ళు గ్యాప్ ఇచ్చి మళ్ళీ సినిమాల్లోకి వద్దాం అనుకునే సమయంలో మాత్రం ఆమె ఎమోషనల్ గా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నట్టుగా తెలిపింది.

తనకి బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్ ముఖ్ ని పెళ్లి చేసుకున్నాక వారికి పిల్లలు పుట్టిన తర్వాత ఇదంతా తన లైఫ్ లో జరిగిందట. చిరంజీవిని తిడతావా.. ఆ నటిని 50 మంది కలిసి, నేటికీ పీడకలే"చిరంజీవిని తిడతావా.. ఆ నటిని 50 మంది కలిసి, నేటికీ పీడకలే" పదేళ్ల తర్వాత సినిమాల్లోకి వస్తున్నావ్ ఇదంతా నీకు వర్కౌట్ అవ్వదు అనే చాలా మంది హేళన చేసేవారు అని జెనీలియా తెలిపింది. ఇక ఫైనల్ గా అవన్నీ పక్కన పెట్టి డేర్ చేసి ఫీమేల్ లీడ్ లో చేసానని తెలిపింది. కాగా ఇన్నేళ్ల గ్యాప్ తర్వాత తన భర్త తోనే 'వేద్' అనే సినిమాలో జెనీలియా నటించి హిట్ కొట్టి హిందీలో మంచి కంబ్యాక్ ఇచ్చింది. అన్నట్టు ఈ చిత్రం కూడా ఏదో కాదు తెలుగులో మాజీ భార్య భర్తలు సమంత, నాగ చైతన్య నటించిన భారీ హిట్ చిత్రం 'మజిలీ'కి రీమేక్ గా తన భర్తతో చేసి మరీ జెనీలియా హిట్ కొట్టింది. ఇక ఇక్కడ నుంచి మళ్ళీ సినిమాల్లో ఆమె బిజీగా మారగా ప్రస్తుతం తెలుగులో కూడా ఒక సినిమా చేస్తున్నట్టుగా భోగట్టా.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ భారీ పౌరాణికం.. ఇండియన్ హిస్టరీలో రానటువంటి మూవీకి ప్లాన్.. నాగవంశీ



తెలుగు సినిమా దగ్గర ఉన్నటువంటి టాప్ మోస్ట్ దర్శకుల్లో అంతా పాన్ ఇండియా సినిమా వైపు వెళుతున్నారు కానీ ఎప్పుడో వరల్డ్ క్లాస్ థాట్ ప్రాసెస్ తో సినిమాలు చేసిన దర్శకుడు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాత్రం ఇప్పటికీ వెనుకబడి ఉండడం అనేది తన అభిమానులకి కొంచెం ఇబ్బందికర అంశమే అనిక్ చెప్పక తప్పదు. కాగా త్రివిక్రమ్, రాజమౌళి అలానే సుకుమార్ ఈ ముగ్గురూ తెలుగు సినిమా దగ్గర వేసుకున్న ముద్ర వేరు. ముగ్గురూ సెపరేట్ లీగ్ తో తమ మార్క్ సినిమాలు తీసి అలరించారు. ఇక ముగ్గురిలో రాజమౌళి త్రివిక్రమ్ నడుమ కొన్ని అంశాలు కలుస్తాయి. ఇద్దరికీ చరిత్ర కోసం ముఖ్యంగా మన పురాణాలు నుంచి ప్రేరణ చెందడం వారి సినిమాల్లో ఎన్నో సీన్స్ లో కనిపిస్తూ ఉంటాయి. అయితే రాజమౌళి ఇలా పలు హిస్టారికల్ సినిమాలు వాటిలో వాటి ఛాయలు పెట్టి చేశారు కానీ ఇంకా త్రివిక్రమ్ నుంచి ఇలాంటి సినిమాలు ఇంకా పడలేదు.

సో దీనితో గురూజీ నుంచి ఒక సరైన సినిమా ఎప్పుడు పడుతుందా అని చూస్తున్న వారికి మాత్రం త్రివిక్రమ్ ఇచ్చే సమాధానం మామూలు రీతిలో ఉండదు అని తన ఆస్థాన నిర్మాత సూర్య దేవర నాగవంశీ చెబుతున్నారు. కాగా నాగవంశీ త్రివిక్రమ్ కాంబినేషన్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్ తో ఇద్దరితో సినిమాలు ఉన్నాయి. కాగా ఈ ఇద్దరిలో ఒక సినిమా మాత్రం వచ్చాక మొత్తం ఇండియన్ సినిమా మాట్లాడుకునే రేంజ్ లో ఉంటుంది అని చెబుతున్నారు. కాగా పలు ఇతిహాస సినిమాలు ఇపుడు తక్కువ అవుతున్నాయి అనే ప్రశ్నకి త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్న సినిమా అయితే అసలు అటు రామాయణం, మహాభారతం లతో సంబంధం లేకుండా ఇపుడు వరకు రాని కొత్త సినిమాగా తీసుకొచ్చేలా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలిపారు.

దీనితో త్రివిక్రమ్ గేమ్ లోకి కొంచెం లేట్ గానే వస్తున్నప్పటికీ ఇండియన్ సినిమా దగ్గర దిమ్మ తిరిగిపోయే సినిమాతో రాబోతున్నారని చెప్పవచ్చు. కాగా త్రివిక్రమ్ కి మహారభారతం, రామాయణ ఇతిహాసాలపై ఉన్న పట్టు ఏ పాటిదో తన పాత ఇంటర్వ్యూలు చూస్తే తెలుస్తుంది.

అంత అవగాహనా ఉన్న త్రివిక్రమ్ మంచి క్లారిటీతో ఓ సినిమా చేస్తే దాని ఇంపాక్ట్ ఖచ్చితంగా మరో లెవెల్లో ఉంటుంది. సో తన నుంచి ఆ చిత్రం ఎపుడు వస్తుందో ఏ హీరోతో వస్తుందో అనేది ఇప్పుడుకి సస్పెన్స్ గానే నిలిచింది. సో వేచి చూడాలి ఈ ప్రాజెక్ట్ ఏంటి ఎవరితో అనేది. కాగా త్రివిక్రమ్ నుంచి గత ఏడాదిలో సూపర్ స్టార్ మహేష్ బాబుతో గుంటూరు కారం సినిమా వచ్చింది. ఆ సినిమా తర్వాత అల్లు అర్జున్ తో సినిమా స్టార్ట్ కావాల్సి ఉంది కానీ ఈ సినిమా ప్రస్తుతానికి హోల్డ్ లో ఉందట.

# షణ్ముఖ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

ఎలాంటి వైద్య వసతులు లేని మారుమూల గ్రామంలో నిత్యం పూజలు చేసే ఉపాసకుడు విగాండ (చిరాగ్ జానీ) దంపతులకు ఆరు ముఖాలతో కురూపిగా ఉన్న కుమారుడు జన్మిస్తాడు. ఆ బాలుడి ముఖం చూసిన వారాంత షాక్ గురవుతుంటారు. తన కుమారుడికి విగాండ షణ్ముఖ అని నామకరణం చేస్తాడు. తన కుమారుడు కూరుపి అవతారం నుంచి అందగాడుగా కావడానికి మాంత్రికుడు సలహాతో ఓ ప్రయత్నం చేస్తుంటాడు. ఇదిలా ఉండగా, కార్తీ (ఆది సాయికుమార్) పోలీస్ ఆఫీసర్. డ్రగ్స్ మాఫియాను పట్టుకొనేందుకు వెళ్లిన సమయంలో జరిగిన దాడిలో తన పిస్టల్ కోల్పోతాడు. ఇక కాలేజీలో లవర్ సారా (అవికా గోర్) క్రిమినాలజీపై రీసెర్చ్ చేసి.. అదృశ్యం అవుతున్న అమ్మాయిల ఆచూకీ కోసం ఆరా తీస్తుంటుంది. మహేశ్ బాబు కెరీర్ లోనే చెత్త సినిమా.. 9 ఏళ్లకు తప్పు ఒప్పుకున్న డైరెక్టర్.. ఎవరంటే?"మహేశ్ బాబు కెరీర్ లోనే చెత్త సినిమా.. 9 ఏళ్లకు తప్పు ఒప్పుకున్న డైరెక్టర్.. ఎవరంటే?"

తన కుమారుడిని అందగాడిగా చేయడానికి విగాండ ఎలాంటి నేరాలకు పాల్పడ్డాడు? అమ్మాయిల అదృశ్యానికి విగాండకు ఏదైనా సంబంధం ఉందా? కార్తీ, సారా ఎందుకు విడిపోయారు? కార్తీ, సారా మధ్య మళ్లీ ప్రేమ చిగురించిందా? పొగొట్టుకొన్న తుపాకిని కార్తీ సంపాదించుకొన్నాడా? సారాను విగాండ మనుషులు కిడ్నాప్ చేసి ఏం చేశారు? ఈ కథలో శ్రీకాంత్, కౌశిక్ (కౌశిక్), వర్షిత (అరియానా గ్లోరి), కమల్ (ఆదిత్య ఓం) పాత్రలు ఏంటి? షణ్ముఖ చివరికి అందగాడుగా మారాడా? అనే ప్రశ్నలకు సమాధానమే షణ్ముఖ సినిమా కథ. ఆరు ముఖాలు ఉన్న కురూపి షణ్ముఖ జననంతో సినిమా కథ ఆసక్తిగా మొదలవుతుంది. అయితే షణ్ముఖను అందగాడుగా చేయాలనే తండ్రి విగాండ ప్రయత్నాలు ఏం విధంగా ఉంటాయనే క్యూరియాసిటీని దర్శకుడు క్రియేట్ చేశారు. కానీ కథను సామాజిక అంశాలు, డ్రగ్స్ యాక్టివిటీస్ వైపు మళ్లించడం వల్ల కథ ట్రాక్ తప్పిందా? అనే అనుమానం కలుగుతుంది. షణ్ముఖ ఎపిసోడ్ వరకు రకరకాల పాత్రలు, వారి మధ్య సన్నివేశాలు ప్రేక్షకుడిని గందరగోళానికి గురి చేస్తాయి. దర్శకుడు ఎంచుకొన్న స్క్రీన్ ప్లే కూడా కాంప్లికేటెడ్‌గా ఉండటంతో ఏం జరుగుతుందనే విషయం అర్థం కాదు. కానీ చివరి 20 నిమిషాలు కథను నడిపించిన విధానం దర్శకుడికి కథపై ఉన్న పట్టు ఏమిటో తెలుస్తుంది. అందుకే పవన్ కల్యాణ్ కు ఓటేయలేదు.. కోర్ట్ హీరోయిన్ శ్రీదేవి"అందుకే పవన్ కల్యాణ్ కు ఓటేయలేదు.. కోర్ట్ హీరోయిన్ శ్రీదేవి" నటీనటుల విషయానికి వస్తే.. ఆది సాయికుమార్ పోలీస్ ఆఫీసర్‌గా తన పాత్రలో ఒదిగిపోయాడు. ఆ క్యారెక్టర్ తగినట్టుగా యాటిట్యూడ్, బాడీ లాంగ్వేజ్‌ను చక్కగా చూపించాడు. కథలో వేరియేషన్స్ ఎక్కువగా ఉండటం.. అలాగే పాత్రలు కూడా ఎక్కువగా ఉండటం వల్ల సోలోగా ఆది చేయడానికి స్కోప్ లేకపోయింది. అవిక గోర్ గ్లామర్‌తోపాటు ఫెర్ఫార్మెన్స్‌తో మెప్పించే ప్రయత్నం చేసింది. చిరాగ్ జానీ, ఆదిత్య ఓం తదితరులు ఫర్వాలేదనిపించారు. ఆరియానా గ్లోరి ఇతరులు అతిథి పాత్రలకే పరిమితమయ్యారు.

టెక్నికల్ విషయానికి వస్తే..ఈ సినిమాకు అసలు సిసలైన హీరో రవి బస్రూర్. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తో పలు సన్నివేశాలను బాగా ఎలివేట్ చేశాడు. చివరి 20 నిమిషాలు సినిమాలో రవి బస్రూర్ మార్క్ కనిపించింది. మిగితా సాంకేతిక అంశాలు ఫర్వాలేదనిపిస్తాయి. తులసీరామ్ సాప్పని, రమేష్ యాదవ్, షణ్మగం సాప్పని అనుసరించిన ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయి. చివర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో క్రియేట్ చేసిన సాంగ్ ఆకట్టుకొనేలా ఉంది.

కమర్షియల్ వాల్యూస్ కలిపి చేసిన డివోషనల్ థ్రిల్లర్ షణ్ముఖ. కథాపరంగా మంచి పాయింట్‌తో దర్శకుడు షణ్మగం చేసిన ప్రయత్నం బాగానే ఉంది. కథను బలమైన సన్నివేశాలుగా విడగొట్టడంలో, రాసుకోవడంలో సరిగా దృష్టిపెట్టాలేదా? అనిపిస్తుంది. సినిమా ఓపెనింగ్, క్లోజింగ్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. మధ్యలో వచ్చే సన్నివేశాలు, కథ, కథనాలు కొంత వీక్‌గా అనిపిస్తాయి. క్లైమాక్స్‌లో కంటెంట్ పరంగా, రవి బస్రూర్ మ్యూజిక్ పరంగా ఓ మ్యాజిక్ చేసే ప్రయత్నం అభినందనీయం. డివోషనల్ థ్రిల్లర్స్ చూడాలనే ఆసక్తి ఉన్నవారు షణ్ముఖ సినిమాను చూడొచ్చు.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com